కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొనుగోలు కేంద్రంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కల్వకుర్తి, మార్చి 7 : కల్వకుర్తి పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్, ఎన్‌సీసీపీ, కల్వకుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేరుశనగ కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగను మార్క్‌ఫెడ్ రూ.6,783 మద్దతు ధరకు వేరుశనగను కొనుగోలు చేస్తుందని, రైతు లు అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డితో పాటు మార్క్‌ఫెడ్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

బిజినేపల్లి : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

బిజినేపల్లి/నాగర్‌కర్నూల్ రూరల్/తిమ్మాజిపేట, మార్చి 7: మండలంలోని అల్లీపూర్‌లో శుక్రవారం ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందన్నారు. నాగర్‌కర్నూల్ మండలంలోని మంతటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగ్స్, పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తిమ్మాజిపేట మండలం ఇప్పలపల్లిలో శుక్రవారం ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లులేని పేదలకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, జీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సతీశ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, వెంకటస్వామి, రాములు, నషీర్, బన్నయ్య, ఈశ్వర్, నాగేశ్, ఎంపీడీవో లక్ష్మిదేవి, రమణారావు పాల్గొన్నారు.

బంగారు వ్యాపారుల కారుపై దుండగుల దాడి

కొల్లాపూర్ రూరల్, మార్చి 7 : కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి సమీపంలో కేఎల్ఐ కాల్వ వద్ద గురువారం రాత్రి బంగారం వ్యాపారులపై దోపిడీ దుండగులు కారుపై దాడులు చేశారు. పోలీసుల సమాచారం ప్రకారం పెంట్లవెల్లి మండల కేంద్రానికి చెందిన బంగారు వ్యాపారులు ముమ్మడి రాజవర్ధన్, రాఘవేందర్, వెంకటేశ్, రమేశ్‌లు గురువారం ఉదయం 8గంటలకు హైదరాబాద్ వెళ్లి పని ముగించుకొని తిరిగి మళ్లి పెంట్లవెల్లికి వస్తుండగా కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి గ్రామ సమీపంలో కేఎల్ఐ కాల్వ దగ్గర రాత్రి 10.30 గంటలకు కొంత మంది దుండగులు కారుకు అడ్డంగా రోడ్డు పై రాళ్లు పెట్టి కారు పై రాళ్లతో దాడులు చేసి కారు అద్దాలు పగలు గోట్టారని బాధితులు దుండగుల చేత తప్పించుకోని నేరుగా కొల్లాపూర్ పోలీసు స్టేషన్‌కొచ్చి ఎస్సైకి ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. ఫిర్యాదుదారుల ప్రకారం కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రుషికేశ్ తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

- డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపాల్ అండ్ సెషన్స్ జడ్జి రాజేశ్‌బాబు

కార్యక్రమంలో పాల్గొన్న కోర్టు సిబ్బంది, మహిళలు

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 7 : మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపాల్ అండ్ సెషన్స్ జడ్జి రాజేశ్‌బాబు అన్నారు. హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్‌కర్నూల్ వారి ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పురుషుడి విజయం వెనుక స్త్రీ కృషి ఉం టుందన్నారు. స్త్రీలు ఇంటి నుంచి ధైర్యం గా బయటకొచ్చి అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారని పేర్కొన్నారు. అనంతరం న్యాయశాఖ మహిళా ఉద్యోగులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ లీగల్ సర్వీసెస్ అథారిటీ సబిత అడిషనల్ జూనియర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాధాకృష్ణ, బార్ సెక్రటరీ పర్వత్‌రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మధుసూదన్‌రావు, న్యాయవాదులు, ఉద్యోగులు ఉన్నారు.

నేడు ప్యాడ్ల పంపిణీ

కల్వకుర్తి రూరల్, మార్చి7 : కల్వకుర్తి పట్టణంలోని కేజీబీవీ పాఠశాల, కళాశాలలో శనివారం మానవతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈకో ఫ్రెండ్లీ అండ్ రీయూజబుల్ క్లాత్ ప్యాడ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, MOHAMMED ABDUL RUB S/o MOHAMMED ABDUL SATTAR, R/o : 1-6-20/2, OPP: Old Bus Depot, Railway Station Road, Mahabub Nagar - 509001. Changed my son name from MOHAMMED HUZAIFAH to MOHAMMED ABDUL HUZAIFAH, Passport No : X 8758831.
NT-MBNR

PLOT FOR SALE

★300 Sq.Yards Plot having High-tension Power Line with East Face at Marlu, MBNR, Rs. 18L. 9700678568.
NT-09423

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 7 : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కోటేశ్వర్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి రెండో పీఆర్సీ ప్రకారం వేతనాలు పెంచి ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు కానీ కార్మికులను వెంటనే నమోదు చేసి ప్రతినెల ఒకటో తేదీన వేతనాలు అకౌంట్‌లో జమ చేసే విధంగా ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన వాగ్దానాలను పరిష్కారించకూడ కాలయాపన చేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, వెంకట్‌రెడ్డి, రాము, వెంకటయ్య, సుబ్బయ్య, భూషణ్, బాలస్వామి పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించిన పంచాయతీ కార్మికులు

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, మార్చి 7 : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాడు సీఐటీయూ ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఏవో భరత్ కుమార్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఈశ్వర్, మల్లేశ్, బాలస్వామి, కురుమయ్య, పరమేశ్, అశోక్, బాలు, సహదేవుడు, చంద్రమ్మ, సాయమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ రూరల్ : ఎంపీడీవో కోటేశ్వర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జీపీ కార్మికులు

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, మార్చి 7 : పారిశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలను ఇవ్వాలని శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని పంచాయతీ కార్మికులు ముట్టడించారు. కార్మికుల ముట్టడితో ఎంపీడీవో కార్యాలయంలోకి అధికారులు వెళ్లకుండా గేటు ఎదుట బైఠాయించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు బాలస్వామి, మద్దిలేటి, ఎల్లమ్మ, శారదమ్మ, బక్కమ్మ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు సమయాన్ని వృథా చేయొద్దు

- డీఈవో రమేశ్‌కుమార్

అమ్రాబాద్, మార్చి 7 : పదో తరగతి విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా వినియోగించుకోవాలని డీఈవో రమేశ్‌కుమార్ అ న్నారు. శుక్రవారం మండలంలోని అన్ని ప్రభు త్వ పాఠశాలలు, డీఏవీ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. పరీక్షలు సమీపిస్తుండడంతో సమయాన్ని వృథా చేయకుండా పరీక్షలకు సన్నద్ధమవ్వాలన్నారు. అనంతరం తెలుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని బోధన చేస్తున్న ఛాత్రోపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో బాలకిషన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీఈవో రమేశ్‌కుమార్

నష్టం తలపెట్టిన వారిని శిక్షించాలి

- మైలారంగుట్ట పరిరక్షణ పోరాట కమిటీ కోశాధికారి అనిల్

అచ్చంపేటటౌన్, మార్చి 7 : బొప్పాయి తోటకు నష్టం తలపెట్టిన వారిని కఠినంగా శిక్షించాలని మైలారంగుట్ట పరిరక్షణ పోరాట కమిటీ కోశాధికారి అనిల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇన్‌స్పెక్షన్ బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తోటకు నష్టం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మైలారంగుట్ట తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని పేర్కొన్నారు. బల్మూర్ మండలం మైలారంలో గుండాల అనిల్ బొప్పాయి పండ్ల తోటను ఆరు ఎకరాల్లో సాగు చేస్తుండగా, పండ్ల కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు తోటపై దాడి చేసి పండ్లను ధ్వంసం చేశారని, దీంతో తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తోటను నష్టం చేయడమే కాకుండా బోర్‌వెల్ స్టార్టర్‌ను విప్పి పెట్టి స్టార్ట్ చేయగానే ప్రమాదం జరిగే విధంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ విషయమై అనిల్ బల్మూర్ పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు పోలీసులు ఎవరిపై చర్యలు తీసుకోలేదన్నారు. అనిల్‌కుమార్ మైలారం గుట్టను రక్షించుకోవాలని మైలారం గుట్ట పరిరక్షణ పోరాట కమిటీలో కోశాధికారి బాధ్యతలో ఉన్నాడని, అందుకోసమే దుండగులు ఈ చర్యలకు ఒడిగడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, జక్క బాలయ్య, బాలయ్య, వెంకటేశ్, వెంకటేశ్వర్ రావు, బాల్ లింగయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ కోశాధికారి అనిల్

దళితులపై దౌర్జన్యం

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 7 : జిల్లా కేంద్రంలోని బాబుజగ్జీవన్‌రాం భవన్‌లో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, జిల్లా ఇన్‌చార్జి పృథ్వీరాజ్, జిల్లా అధ్యక్షుడు రాంచందర్, అసెంబ్లీ ఇన్‌చార్జి కొత్తపల్లి కుమార్‌లు మాట్లాడుతూ తాడూరు గ్రామ దళిత మహిళ మేరమ్మ 2020వ సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఓ జేసీబీ కొనుగోలు చేశారు. ఇప్పటి వరకు 31కిస్తీలు కట్టింది. మిగిలిన 13 కిస్తీలను ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ డబ్బులు లేదా వేరే సర్దుబాటు చేసినా కట్టాలని అనుకున్నారు. ఆలోపే బిజినేపల్లి మండలానికి చెందిన పవన్ తాను సీజింగ్ ఏజెంట్‌ను అని మరో ముగ్గురు వచ్చి జేసీబీ కిస్తీలు కట్టలేదని, అందుకే తాము జేసీబీని తీసుకెళ్తున్నామంటూ బెదిరించారు. ఈ విషయాన్ని బీఎస్పీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లురవి ఈ ఘటనపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. పార్టీల ఏమైనా న్యాయం మాత్రం ఆ పాలక వర్గాలకేనా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో బాధిత మహిళా కుమారుడు చక్రవర్తి, బీఎస్పీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు మహేశ్, అసెంబ్లీ మాజీ అధ్యక్షుడు మహేష్‌యాదవ్, అసెంబ్లీ కమిటీ ప్రధాన కార్యదర్శి మడుపునాగేశ్, బిజినేపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాంచందర్, శివకృష్ణ, టౌన్ అధ్యక్షుడు మధు, నాయకులు శేఖర్, రాములు, వనపట్ల రాంచందర్, నాగార్జున, బీవీఎఫ్ జిల్లా కన్వీనర్ వెంకటేశ్, బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.

ముగ్గురు విద్యార్థులు మాల్‌ప్రాక్టీస్

కోడేరు, మార్చి 7 : ఇంటర్ పరీక్షల్లో ముగ్గురు విద్యార్థులు మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడుతూ పరిశీలకులకు దొరికినట్లు కోడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతమ్మ శుక్రవారం తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. ఈ పరీక్షల్లో ముగ్గురు విద్యార్థులు చూసి రాస్తు పట్టుబడ్డారు. ఇంటర్ బోర్డు పరిశీలకులు వీరిని పట్టుకొని మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడ్డారని తెలిపినట్లు ఆమె తెలిపారు. కాగా మొత్తం కళాశాలలో 325 మంది విద్యార్థులు ఉండగా 307 మంది పరీక్షకు హాజరయ్యారు.

జన ఔషధి మందులను వాడండి

- జనరల్ దవాఖాన మెడికల్ సూపరింటెండెంట్ రఘు

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 7 : జిల్లా కేంద్రంలోని జనరల్ దవాఖానలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేకంగా నిర్వహిస్తున్న జన ఔషధి దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకటదాసు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు చవకగా అన్ని రకాల వ్యాదుల చికిత్సలకు మందులు అందుబాటులో ఉంచాలని ప్రజా ఉపయోగార్థం జన ఔషధి దుకాణాలను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంవో రవిశంకర్, డాక్టర్ ప్రశాంత్, పీపీ యూనిట్ వైద్యులు సంతోష్, అభిరామ్, సిబ్బంది ఉన్నారు.

'క్షయవ్యాధి అంతం మనందరి పంతం'

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 7 : క్షయవ్యాధి అంతం మనందరి పంతం అని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట్‌దాసు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పురపాలక సంఘం కార్యాలయంలోని పారిశుధ్య కార్మికులకు క్షయవ్యాధి గుర్తింపుపై ప్రత్యేకంగా శుక్రవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయరహిత సమాజంగా ఏర్పడడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్షయవ్యాధి ప్రోగ్రాం అధికారి రాజశేఖర్, కమిషనర్ నరేశ్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

అచ్చంపేటటౌన్, మార్చి 7 : పట్టణంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే గురువారం అర్ధరాత్రి పట్టణంలోని పాతబజార్ గాంధీ విగ్రహం వద్ద ఉన్న రేషన్ షాపులో నుంచి దాదాపు 26 బస్తాల రేషన్ బియ్యాన్ని ఓ బొలేరో వాహనంలోకి తరలిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని తెలకపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్, బల్మూర్ మండలంలోని తుమ్మన్‌పేట గ్రామానికి చెందిన ఉస్మాన్‌లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అచ్చంపేట ఎస్సై రమేశ్ తెలిపారు.

9న జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌కు క్రీడాకారుల ఎంపిక

కల్వకుర్తి రూరల్, మార్చి 7 : కల్వకురి పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 9న ఆదివారం జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌కు క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు అసోసియేషన్ అధ్యక్షుడు విజేందర్, ప్రధాన కార్యదర్శి స్వాములు శుక్రవా రం తెలిపారు. అండర్ -14, 16, 18, 20 ఏండ్ల వయసుగల వారికి 400 మీటర్లు, వంద మీటర్లలో పోటీలు ఉంటాయని, ఆసక్తిగల విద్యార్థులు ఉదయం 9 గంటలలోపు బర్త్, బోనఫైడ్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.

వివరాలకు ఫోన్ 9866469054 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

హెచ్ఐవీ ఎయిడ్స్‌పై కళాజాత ప్రదర్శన

బిజినేపల్లి, మార్చి 7: మండలంలోని మంగనూర్‌లో ఆర్టీసీ బస్టాండ్‌లో ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో కళాజాత బృందం ప్రదర్శన నిర్వహించారు. ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాకారులు తమ ఆటపాటలతో ఎయిడ్స్ సోకే విధానం, సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నర్సింహ, చెన్నయ్య, జ్యోతి, పద్మ, అనిత, హేమలత పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న కళాకారులు

అపోహలను తొలగించి చికెన్, ఎగ్స్ వినియోగించాలి

అచ్చంపేటరూరల్, మార్చి 7 : చికెన్, ఎగ్స్ వినియోగంపై ప్రజలు అపోహలు తొలగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మల్లమ్మ కుంట సమీపంలో తెలంగాణ జోన్ ప్రిమియం చిక్ ఫిడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రజలకు చికెన్, ఎగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి చికెన్ కంపెనీ అవుట్ లెట్ సంతోష్‌రెడ్డి షాప్ వద్ద ఫ్రీ చికెన్, ఎగ్స్ మేళాను నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు ఫ్రై చేసిన చికెన్ ఫ్రై, గుడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

చికెన్ ఫ్రై, గుడ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

బిజినేపల్లి, మార్చి 7 : మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని జిల్లా లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి సబిత అన్నా రు. శుక్రవారం బిజినేపల్లిలోని జి ల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మహిళా ఉపాధ్యాయులు సాధికారతకు ప్రతిబింభంగా పనిచేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం మహిళలకు మె మెంటోలను అందజేశారు. కార్యక్రమంలో మె డికల్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ సుగుణ, ఎంఈవో రఘునందన్‌శర్మ, లక్ష్మీనారాయణ ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి సబిత

ఏకలవ్యను పరిశీలించిన జేడీ

వెల్దండ, మార్చి 7 : మండలంలోని గుండాల గ్రామ సమీపంలో ఉన్న తెలంగాణ ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలను శుక్రవారం కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ డైరెక్టర్ శివానంద బచిగుండి, ఏకలవ్య గురుకులాల అకాడమిక్ ఓఎస్డీ రామారావు, స్పోర్ట్స్ ఆఫీసర్ వీర్యానాయక్ పరిశీలించారు. వారికి ప్రిన్సిపాల్ ప్రదీప్‌కుమార్ పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు పాఠశాల పని తీరు, విద్య, నాణ్యమైన ఆహారం, క్రీడా ప్రాం గణంతోపాటు తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.

ఏకలవ్య గురుకుల పాఠశాలకు వచ్చిన అధికారులు

వాటర్ ప్లాంట్ బహూకరణ

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 7 : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గగ్గలపల్లి విద్యార్థులకు లింక్‌వెల్ టెలిసిస్టం ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు కమ్యూనిటీ ఫ్యూర్ వాటర్ ఫర్‌ఆల్ ఫర్‌లైఫ్ సంస్థ సభ్యులు విద్యార్థులకు తాగడానికి సురక్షితమైన నీటిని అందించాలనే సంకల్పంతో దాదాపు రూ.2లక్షలు విలువ చేసే వాటర్ ప్లాంట్‌ను పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మోహన్‌రావు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన మంచినీటి ఏర్పాటు చేయాలనుద్దేశంతో వాటర్ ప్లాంట్‌ను పాఠశాలకు అందజేశామన్నారు. అలాగే విద్యార్థులందరికీ స్టీల్ వాటర్ బాటిల్‌ను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ జనరల్ మేనేజర్ మోహన్‌రావు, మేనేజర్ శ్రీరామ్, సీడీపీ మేనేజర్ రమేశ్, శ్రీనివాస్‌రావు, అజీమ్, రాజశేఖర్‌రావు, ఎంపీడీవో కోటేశ్వర్, ఎంఈవో భాస్కర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గీత, పంచాయతీ సెక్రటరీ శశికళ, ఎంపీవో భరత్‌కుమార్, రామస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గగ్గలపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు వాటర్‌ప్లాంట్ వితరణ

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

చారకొండ, మార్చి 7 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఆర్భాటంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని సీపీఎం జిల్లా నేత బాలస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి విస్మరిస్తుందన్నారు. రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి అరకొర మాఫీ చేసి చేతులు దులుపుకున్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించా రు. కార్యక్రమంలో నాయకులు మధు, వెంకటయ్య, రాములు, అంజయ్య పాల్గొన్నారు.